క్లుప్తంగా

గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి పూజలు



అయ్యప్పలకు ఇరుముడి కడుతున్న గురుస్వామి కృష్ణమూర్తి శాస్త్రి

సీతానగరం: మండలకేంద్రంలోని సువర్ణముఖినదీ తీరాన నిర్మించిన ములగశర్ల గణేష్ సన్నిధానంలో గురువారం ఉదయం తామరఖండి గ్రామానికి చెందిన గురుస్వామి తిమిటి కృష్ణమూర్తిశాస్త్రి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తుల ఇరుముడి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ 41 రోజులు అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకున్న భక్తులు శబరిమలై వెళ్లి పంబలో స్నానాలు చేసి స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారన్నారు. గణేష్‌స్వామి సన్నిధానంలో దీక్షతీసుకున్న వారితో పాటు వివిధ సన్నిధానాల్లో 41 రోజులు దీక్ష పూర్తి చేసుకున్న భక్తులకు ఇక్కడే ఇరుముడులు కట్టినట్లు చెప్పారు.

లక్ష్మీ నృసింహ స్వామికి పుష్పాలంకరణ



సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖి నదీ తీరాన కొలువైన లక్ష్మీనృసింహ స్వామి గురువారం వివిధరకాల పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వేకువ జాము నుంచి ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించి భక్తుల దర్శనానినికి ఏర్పాటు చేశారు. సాలూరు, మక్కువ, రామభద్రపురం, పార్వతీపురం జియ్యమ్మవలస, గరుగుబిల్లి, బలిజిపేట మండలాల నుంచి వివిధ రకాల వాహనాలతో వందలాదిగా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఉపవాసాలతో దూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులకు పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మండలంలోని నర్సిపురం సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ఎలక్ట్రికల్ ఏఈ రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో గల కారాడవలస, పెదబొండపల్లి, పుట్టూరు, సూడిగాం, ఎమ్మార్‌నగరం, సంగంవలస, ఆర్‌కె బట్టివలస, చినబొండపల్లి, పెదమరికి, చినమరికి, లక్ష్మీనారాయణపురం, వెంకంపేట, నర్సిపురం, పట్టణంలోని వైకేఎం కాలనీ, వెంకంపేట గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

నేడు జిల్లా వ్యవసాయ సలహాసంఘం సమావేశం

పార్వతీపురం: జిల్లా వ్యవసాయ సలహా సంఘం సమావేశం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి సంఘం సభ్యులు హాజరు కావాలని కోరారు.

నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి

పార్వతీపురం: కలెక్టరేట్‌లో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కలెక్టరేట్ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పీఎంసీ అమలు పరిశీలన



నల్లరాయిగూడ స్కూల్‌లో పరిశీలన చేస్తున్న పీఎంసీ బృందం

భామిని: మండలంలోని నల్లరాయిగూడ జీపీఎస్ స్కూల్‌ను ఐటీడీఏ ప్రత్యేక బృందం గురువారం పరిశీలించింది. ప్రాజెక్టు అధికారి కె.కల్పనాకుమారి ఆదేశాల మేరకు ప్రాజెక్టు మోనిటరింగ్ క్యాంపెయిన్ మెథడ్‌లో అమలు చేస్తున్న బోధనాంశాలను జీసీడీఓ జి.రాములమ్మ ఆధ్వర్యంలో ఏఎంఓ కోటిబాబు, ఏఎంఓ చిరంజీవులు బృందం పరిశీలించింది. విద్యా బోధనాంశాలపై హెచ్ఎం మోటక రవికుమార్‌తో చర్చించారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

• ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్:

పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కావాలంటే సీఎంగా మళ్లీ జగనన్నే రావాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని ములగ గ్రామంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.21.83కోట్లు ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. అలాగే నాడు–నేడు పథకంలో పాఠశాలలు, ఆస్పత్రులు, సచివాలయ కార్యాలయాలు, రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు రూ.2.08 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో గ్రామ ప్రజలకు అందించిన సహాయాన్ని తెలియజేసే ఆర్థిక వివరాలు గల



పార్వతీపురంటౌన్‌:వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

ప్రదర్శన బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆపుబాబు నాటకం జగనన్నే మా నమ్మకం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బి.రేవతమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.రమేష్, వైస్ ఎంపీపీ బి.రవికుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీమవరపు కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ వి. గురురాజు, ఆత్మ చైర్మన్ తిరుపతిరావు, పార్టీ నాయకుడు మజ్జి శేఖర్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కన్వీనర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



సాలూరు: కందులపథంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు,నాయకులు



సీతానగరం: రంగంపేటలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, పార్టీమండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు



బలిజిపేట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



అగ్నిప్రమాద బాధితులకు సాయం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: నియోజకవర్గంలో గడిచిన రెండు రోజుల పాటు జరిగిన అగ్నిప్రమాదాల్లో సర్వం కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు గురువారం ఆర్థిక సాయం అందించారు. పార్వతీపురం పురపాలకసంఘం పదోవార్డు పెదమాదిగ వీధిలో కె. సురేష్, మండలంలోని నర్సిపురం గ్రామంలో మూడడ్ల సురేష్ ఇళ్లలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు కాలిపోవడంతో వారు సర్వం కోల్పోయారు. దీంతో బాధితులకు ఒక్కొక్కరికి రూ.10వేలు, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే జోగారావు వారికి అందించి అండగా నిలిచారు. తమకు సాయం చేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివన్నారాయణ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్‌లు జలుమూరి దివ్య, ఎస్.సుదీర్, పీఏసీఎస్ చైర్మన్ కె.సత్యన్నారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ వి.గురురాజు, పార్టీ నాయకుడు మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ బి.రవికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంగంవలస మహిళలకు సాయం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నామని పార్వతీపురం మండలం సంగంవలస గ్రామానికి చెందిన మహిళలు గురువారం ఎమ్మెల్యే జోగారావును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన తక్షణమే స్పందించి వారికి నిత్యావసర సరుకులు, చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

• డ్వామా పీడీ రామచంద్రరావు

సాలూరు: నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బందికి డ్వామా పీడీ రామచంద్రరావు హెచ్చరించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. ఏప్రిల్ 2022 నుంచి 2023 మార్చి31 మధ్య ఉపాధి హామీ నిధులతో ఈజీఎస్, ఐటీడీఏ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఎస్ఏ శాఖల ద్వారా మండలంలో జరిగిన సుమారు 20 కోట్లతో నిర్వహించిన 3090 పనులపై ఆడిట్ నిర్వహించారు. ఉపాధిహామీ అధికారులు సమాధానాలు చెప్పడంలో తడబడడంతో ఆగ్రహం



ప్రజావేదికలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రామచంద్రరావు

వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ రమేష్, ఎంపీడీఓ పార్వతి, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, ఏపీఎంలు రామకృష్ణ, కృష్ణారావు, జేసీఎస్ కన్వీనర్ కళ్లేపల్లి త్రినాథ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి వైఎస్సార్‌బీమా మంజూరు

సీతానగరం: మండలంలోని పెదభోగిలి పంచాయతీ సుంకరివీధిలో బుధవారం ఉదయం అకస్మాత్తుగా మృతిచెందిన ఎస్.రమేష్ అంత్యక్రియల నిమిత్తం మృతుడి కుటుంబానికి రూ.10 వేలు గ్రామ పెద్దలు సమక్షంలో అందజేశామని ఈఓ జె.వెంకటరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా లక్షరూపాయలు మంజూరైందని, ముందుగా అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు నగదును అందజేశామన్నారు. ఇంకారావలసిన రూ.90 వేలు మృతుడి భార్య బ్యాంక్ ఖాతాకు జమ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు పి.రామారావు,



మృతుడి కుటుంబానికి రూ.10 వేలు అందజేస్తున్న ఈఓ వెంకటరావు

సచివాలయ కన్వీనర్‌లు కిరణ్‌కుమార్, ఎస్.రమేష్, గ్రామ పెద్దలు అప్పారావు, వెంకటరమణ, గరికయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సచివాలయంవద్ద 17న రేషన్ పంపిణీ

పార్వతీపురం: రేషన్ పంపిణీ సమయంలో అనివార్య కారణాల వల్ల రేషన్ తీసుకోని కార్డుదారులకు ప్రతి నెల 17న మధ్యాహ్నం నుంచి ఎండీయూ వాహనాన్ని సంబంధిత సచివాలయం వద్ద ఉంచి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం నిత్యావసర సరుకులను లబ్ధిదారుల ఇంటివద్దకు సరఫరాచేయనున్నామని ,అయితే ఆ సమయంలో తీసుకోని వారికి సచివాలయం వద్ద పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని కార్డుదారులు వినియోగించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే 1967 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని పేర్కొన్నారు.

గుంటూరు-రాయగడ రైలు పునఃప్రారంభించాలి



స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం ఎంఎల్ నాయకులు

పార్వతీపురంటౌన్: గుంటూరు–రాయగడ రైలును పునఃప్రారంభించాలని సీపీఐ ఎంఎల్ కన్వీనర్ పి.సంఘం కోరారు. ఈ మేరకు గురువారం ఆయన స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విశాఖ–రాయపూర్ రైలును డీఎంయూతో అనుసంధానం చేయడం వల్ల ఉదయం సమయంలో రైలు లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సాధ్యమైనంత త్వరలో సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారులను పాఠశాలల్లో చేర్పించండి



రామాకాలనీలో నిర్వహిస్తున్న ర్యాలీ

సాలూరు: దివ్యాంగ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖాధికారులు రాజ్‌కుమార్, దాస్ కోరారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రామాకాలనీలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఆటపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు జగన్‌మోహనరావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ హేమలత

మక్కువ: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని పార్వతీపురం ఆర్డీఓ కె. హేమలత అన్నారు. మండలంలోని దుగ్గేరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు.

ఇంతవరకు ఎంత ధాన్యం సేకరించారనే విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బొత్స శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రస్టు సభ్యులు

గరుగుబిల్లి: తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయంలో దేవాలయ అభివృద్ధి సేవా ట్రస్టు సభ్యులు గురువారం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. తోటపల్లి ఆలయ చరిత్రను తెలియజేస్తూ 2024 సంవత్సరం క్యాలండర్‌ను సుందరంగా రూపొందించారు. క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈఓ వి.సూర్యనారాయణ, సభ్యులు డి.పారినాయుడు, డి.ధనుంజయరావు, టి.దుర్గారావు, జి.శ్రీరామచంద్రమూర్తి, ఎం.పకీరునాయుడు, శ్రీధర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



ర్యాలీ చేస్తున్న ఐఈఆర్పీలు, దివ్యాంగ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సీతానగరం: ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు కల్పిస్తున్న సంక్షేమపథకాలు, ఉచితవైద్య సేవలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌హక్కులను వారు వినియోగించుకోవాలని ఎంఈఓ–1 జి.సూరిదేముడు కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఐఈఆర్పీ కె. శంకరరావు, రామలక్ష్మిల ఆధ్వర్యంలో స్థానిక మండల భవిత విద్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏంఈఓ సూరిదేముడు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు, తల్లిదండ్రులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించడానికి, ప్రతి మంగళవారం ప్రభుత్వం ఫిజియోథెరఫీ డాక్టర్ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు సదరం సర్టిఫికెట్, బీమా సౌకర్యం, జాతీయ ఉపకార వేతనాల మంజూరు, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధనకు వెసులుబాటు సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశా వినియోగించుకుని తమ పిల్లల్ని చదివించడానికి ప్రతిరోజూ భవిత కేంద్రానికి వచ్చే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫిజియోథెరపీ డాక్టర్ అజయ్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్థానిక భవిత విద్యాకేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్నామని, వివిధ పాఠశాలలనుంచి 8 నుంచి 10 మంది విద్యార్థులు వస్తున్నారని తెలియజేశారు. అంతకుముందు పురవీధుల్లో ఉపాధ్యాయులు, పేరెంట్స్‌తో కలిసి దివ్యాంగులు ర్యాలీ చేశారు. దివ్యాంగులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు ఎంఈఓలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 ఎంపీ రమణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఐఈఆర్పీలు రేణుక, చంద్రకళ, సీఆర్పీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ జి.సూరిదేముడు

దివ్యాంగులను ప్రేమతో చూడాలి

• వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రంగునాయుడు

మక్కువ: దివ్యాంగ చిన్నారులను ప్రేమతో చూడాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు అన్నారు. గురువారం స్థానిక ఎస్ఎన్ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఏర్పడిన అంగవైకల్యం శరీరానికే కాని మనసుకు కాదన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలను సాధారణ పిల్లల మాదిరిగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా దాత కొల్లి సత్యనారాయణ సమకూర్చిన టిఫిన్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు శ్యామ్‌సుందర్, సత్యనారాయణ, మక్కువ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం హేమలత, ఎస్ఎన్ పాఠశాల హెచ్ఎం దొర, విశ్రాంత ఉపాధ్యాయుడు కొల్లి



చిన్నారికి టిఫిన్ బాక్సు అందజేస్తున్న రంగునాయుడు, తదితరులు

చిన్నయ్య, ఐఈడీఎస్ఎస్ ఉపాధ్యాయుడు ఆర్. శంకరరావు, ఐఈఆర్పీలు శైలజ, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న మంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: మున్సిపాలిటీ పరిధి బంగారమ్మకాలనీలో నివాసముంటున్న మన్యం రత్నావతికి లక్షా 10 వేల రుపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖా మంత్రి పీడిక రాజన్నదొర అందజేశారు. గురువారం తన స్వగృహంలో బాధితురాలికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనసున్న నాయకుడైన జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు అనునిత్యం మేలుచేసేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని వివరించారు. రత్నావతి భర్త జయరామ్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సమయంలో సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వంగపండు అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ గిరి రఘు, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గొర్లె జగన్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

• డీఎంహెచ్ఓ బి.జగన్నాథరావు

పార్వతీపురంటౌన్: సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగీ జ్వరాలు రాకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ బి.జగన్నాథరావు సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎన్‌జీఓ హోంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కీటకజనిత వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా, డెంగీ వ్యాధులు రాకుండా దోమలు వృద్ధి కాకుండా ఉండేందుకు ఫ్రైడే, డ్రైడే, ఫెక్టార్ కంట్రోల్ యాప్ ఎలా ఉపయోగపడతాయన్న అంశాలపై అవగాహన కల్పించారు. సత్వర గుర్తింపు వల్ల మలేరియా, డెంగీ వ్యాధుల మరణాలను అరికట్టవచ్చని చెప్పారు. దీనికి క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మలేరియా అధికారి డాక్టర్ వినోద్ కుమార్, సబ్‌యూనిట్ అధికారులు, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, కన్సల్టెంట్ రామచంద్ర తదితరులు పాల్గొనారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ బి.జగన్నాథ రావు